# వైద్య నారాయణం

ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి.నారాయణ | సంపుటి 1: సంచిక 8 | మార్చి 2014 | ఎడిటర్- ఫయాజ్ | వెల అమూల్యం






## గుండెకు కొండంత అండ

గడిచిన మూడు దశాబ్దాల కాలంలో ఎన్నో వైద్య విషయాలను ఓ విద్యార్థిగా అంకిత భావంతో నేర్చుకున్న మహావ్యక్తి. గుండె సమస్యలతో బాధపడే వారిపాలిట ఆపద్బాంధవుడి పాత్ర పోషిస్తూ, గుండెవ్యాధుల నియంత్రణలో అద్భుత నైపుణ్యం కనబరుస్తోన్న అపురూప వైద్యుడే డా॥ జి. సుబ్రహ్మణ్యం గారు..



డా॥ సుబ్రహ్మణ్యం

దేశ, విదేశాల్లో ప్రఖ్యాత పొందిన ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ గంగపట్నం సుబ్రహ్మణ్యం, నారాయణ వైద్యవిద్యాసంస్థల డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ప్రతిరోజు ఉదయం 9 గం॥ నుంచి మధ్యాహ్నం 12 గం॥ వరకు రోగులకు తన సేవలను అందిస్తున్నారు. ప్రస్తుతం (15-03-2014) నుంచి ... రోగులకు సేవలను అందించనున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోగులను పరీక్షిస్తారు. ఇది నెల్లూరు, పరిసర జిల్లాల వారి అదృష్టంగా భావించవచ్చు.


వివరాలు 3లో..


## నారాయణలో కార్పొరేట్ వైద్య సేవ



కార్పొరేట్ వైద్య సేవలో పేర్ల నమోదు

### నమోదు చేస్తే చాలు అన్నీ టకటక
### వెన్నంటి ఉండే ఎగ్జిక్యూటివ్
### వినూత్న సేవ ప్రారంభం

నారాయణ ఆస్పత్రిలో ఎన్నో అధునాతన సౌకర్యాలున్నాయి. మరెన్నో అద్భుత యంత్రపరికరాలున్నాయి. వ్యాధిని క్షణాల్లో ఇట్టే తేల్చేయగల సామర్థ్యం వీటిది. వ్యాధిని నిగ్గుతేల్చాక దాని మూలాలను పసిగట్టి చికిత్సచేసే వైద్య నిపుణులు ఎందరో. నాలుగు జిల్లాలకు ప్రాంతీయ వైద్యకేంద్రంగా ప్రఖ్యాతి పొందిన నారాయణవైద్య కళాశాల ఆస్పత్రిలో రెండు విభాగాలున్నాయి. జనరల్ విభాగం, రెండోది సూపర్ స్పెషాలిటీ. జనరల్, సూపర్ స్పెషాలిటీ రోగులతో నిండి ఉంటాయి. ఇక్కడ వైద్యం చాలా చవక కావడమే ఇందుకు కారణం.

పేద, మధ్య తరగతి రోగులకు నారాయణ ఆస్పత్రి ... నిత్యం అందుబాటులో ఉండే మధ్య తరగతి, ఉన్నతాదాయ వర్గాల నుంచి ఎప్పటినుంచో ఒక ప్రతిపాదన నలుగుతోంది. కొంత ఎక్కువ ఫీజును చెల్లించు కోగలిగినవారు తమను ప్రత్యేకంగా చూడాలని కోరుకుంటున్నారు. తమ పని వత్తిడులతో పోలిస్తే డబ్బు ప్రధానం కాదనేది వీరి వాదన. వీరి ప్రతిపాదనను దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం ఒక సౌకర్యాన్ని వీరికి అందు బాటులోకి తెచ్చింది.


మిగతా 2లో..



నడుం నొప్పికి సర్జరీ — తలకు, పుర్రెకు అరుదైన శస్త్రచికిత్స -2లో..

'నారాయణ ఆరోగ్యమస్తు' వల్ల జీవితం బాగైంది — పాలిచ్చే తల్లులకు క్యాన్సర్ రాదా? -3లో..

హృద్రోగులకు ఉపకరించే యంత్రం ఐఏబీపీ — ఐస్ ఎప్పుడు పెట్టాలి -4లో..

సంతానలేమికి స్త్రీలే కారణమా? — విసర్జన తర్వాత మూత్రం మిగిలి పోతే? -5లో..

వైద్య ఆచార్య డాక్టర్ నారా జనార్దన్ — పాలకూరలో పోషకాలు! -6లో..

# నారాయణలో కార్పొరేట్ వైద్య సేవ

(మొదటిపేజీ తరువాయి)

**ఓపీ పేషంట్లకు..**

నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఉన్నతాదాయ వర్గాలకోసం ప్రత్యేక వైద్య వసతులను ఏర్పాటు చేశారు. ఇందుకోసం రిసెప్షన్‌లో ఒక ప్రత్యేక కౌంటరు ఏర్పాటయింది. ప్రత్యేక వైద్యసౌకర్యాల కోసం వచ్చేవారు మొదట అక్కడ పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుం ది. పేరు నమోదు కాగానే వారికి డాక్టరు అపాయింట్‌మెంట్ ఎన్ని గంటలకు అన్న సమయం ముందుగానే నిర్ణయమవుతుం ది. దీన్ని కూడా వీలయినంత మేరకు జాప్యం లేకుండా చూస్తారు. ఆ వెంటనే వారితో ఒక ఎగ్జిక్యూటివ్ అనుసరిస్తాడు. అతడు వీలయినంత త్వరగా నిపుణుడైన డాక్టరు దగ్గరికి తీసుకెళ్లి చూపిస్తాడు. రోగి ఏ డాక్టరునైతే కోరుకుంటారో అక్కడికే తీసుకెళతారు. డాక్టరుకు చూపించాక డాక్టరు సూచించిన వైద్య పరీక్షలను దగ్గరుండి జాప్యం లేకుండా జరిపిస్తారు. వాటి ఫలితాలను కూడా చాలా త్వరితంగా అందేట్లు చూస్తారు. ఈ విభాగంలో చాలా తక్కువ మంది రోగులను మాత్రమే డాక్టర్లకు కేటాయిస్తారు. తద్వారా వారు ఆ రోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపే అవకాశముండాలన్నది దీని ఉద్దేశం.

**ఇన్‌పేషెంట్లకు..**



రోగికి వైద్యపరీక్షలు



వెన్నంటి డాక్టర్ వద్దకు..

ఒక ఇన్‌పేషెంట్లకు ప్రత్యేక కేటగిరీగా భావిస్తారు. వీరిని ఆస్పత్రిలో చేర్చుకోగానే పేషెంట్ కౌన్సిలింగ్ డిపార్టుమెంట్, కోఆర్డినేటర్ ప్రత్యేక విభాగం పర్యవేక్షణ ప్రారంభమవుతుంది. ఇది రోగి కోలుకుని డిశ్చార్జి అయ్యేంతవరకు కొనసాగుతుంది. రోగి ఈ ప్రత్యేక విభాగంలో చేరిన తర్వాత అవసరమయ్యే నర్సింగ్, సపోర్టింగు సేవలు, డాక్టరు సలహాల విషయంలో ప్రత్యేక విభాగం నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తుంది. రోగి సాధ్యమైనంత తొందరగా కోలుకోవడానికి కృషి చేస్తుంది. తద్వారా వారికి అతి తక్కువ సమయంలో స్వస్థత చేకూర్చడం ద్వారా వారి విలువైన సమయాన్ని కాపాడే అవకాశముంటుంది. రోగి చికిత్సా సమయంలో విశిష్టమైన పర్యవేక్షణ కొనసాగింపు. అందులో ఏవైనా లోపాలు దొర్లాయి అన్నది వారికంటే స్వయంగా తెలుసుకొని నమోదు చేస్తారు. అలాంటివి ముందుగానే మరిన్ని జాగ్రత్తలు తీసుకోవడానికి ప్రత్యేక విభాగం కృషిచేస్తుంది. అందువల్ల రోగి ఈ చికిత్సా విధానం పట్ల సంతృప్తి చెందాడా లేదా అనేది తెలుసుకొనేందుకు, మరింత చక్కగా [illegible] అవకాశం కలుగుతుంది.

# మిక్స్ అండ్ మ్యాచ్...చాఫీ

ఆరోగ్యానికి కాఫీ తాగడం మంచిదా లేక చాయ్ తాగాలా? కాదు కాదు, కాఫీ ఎక్కువ హానికరమా లేక చాయ్ హానికరమా? ఇలాంటి-- అనేక సందేహాలు తరచూ వినిపిస్తుంటాయి. అయితే తాజా పరిశోధనలు ఇందుకు భిన్నంగా...కాఫీ ఆకుతో చేసిన చాయ్ తాగడం మంచిదంటున్నాయి.

కాఫీ చెట్టు ఆకులతో చేసిన తేనీరు ఎలా ఉంటుంది?... సాధారణ తేయాకుతో చేసిన తేనీటి కంటే వగరు, చేదు తక్కువ. అలాగే కాఫీ గింజల పొడితో చేసిన కాఫీతో పోలిస్తే అంత స్ట్రాంగ్‌గా ఉండదు

కాఫీ ఆకు లక్షణాలేమిటి?... నొప్పి, వాపులను తగ్గిస్తుంది. రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తుంది. గుండెసంబంధ వ్యాధులను, డయాబెటిస్ వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. మెదడులోని న్యూరాన్లను రక్షిస్తుంది.

ఇథియోపియా, సౌత్ సూడాన్, ఇండోనేసియా దేశాలలో కాఫీ ఆకుల తేనీటినే తాగుతారు. ఇంతకీ దీనికి ఏ పేరు పెడితే బావుంటుంది? కాఫీ, చాయ్ రెండింటినీ కలిపి 'చాఫీ' అందామా?!

# నడుం నొప్పికి సర్జరీ





వెంకటసుబ్బమ్మ(60) అనే మహిళ నడుంనొప్పితో నడవలేని పరిస్థితి ఏ ర్పడింది. బంధువుల సహాయంతో నారా యణ ఆసుపత్రికి వెళ్లారు. ఆర్థోపెడిక్ డాక్టర్ బి.ఎల్.ఎస్.కుమార్‌బాబును సంప్రదించారు. ఆయన ఆమెకు ఎక్స్-రే, ఎంఆర్ఐ పరీక్షలు నిర్వహించారు. వెన్నుపూస ఎముక ముందుకు జారి వెన్నుపాము మీద ఒత్తుకుంటున్నట్లు నిర్ధారించారు. వెంటనే ఆపరేషన్ చేయాలని నిర్ధారించారు. ఆపరేషన్ చేసి రాడ్లు, స్క్రూలు బిగించి ముందుకు జరిగిన వెన్నుముకను సరిచేశారు. కాళ్లకు పటుత్వం కలిగి రోగి ఆపరేషన్ అయిన నాలుగో రోజే తిరిగి తనంతట తానే నడవగలిగారు. ఈ ఆపరేషన్‌కు ముందు తాను చాలా ఇబ్బంది పడ్డానని, ఇప్పుడు హాయిగా నడువగలుగుతున్నానని ఆమె సంతృప్తిని వ్యక్తం చేశారు.



డా॥బి.ఎల్.ఎస్.కుమార్‌బాబు
ఆర్థోపెడిక్ విభాగం

# తలకు, పుర్రెకు
# అరుదైన శస్త్ర చికిత్స





ప్రకాశం జిల్లాలోని చీమకుర్తికి చెందిన బాలకోటయ్య(25)కు హైవోల్టేజీ షాక్ తగిలింది. తల పైభాగం పూర్తిగా కాలిపోయింది. కుడి భుజం నుంచి కిందివరకు కూడా కాలింది. అతనిని వెంటనే ఒంగోలు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. వారు చికిత్స చేసి అందులో భాగంగా కుడిచేతిని మోచేతి వరకు తీసివేశారు. తల భాగానికి ప్లాస్టిక్ సర్జరీకోసం నారాయణ ఆస్పత్రికి పంపారు. అతడు నారాయణ ఆస్పత్రికి వచ్చి ప్లాస్టిక్ సర్జన్ డాక్టరు అమర్ రఘునారాయణ్ ను కలిశాడు. ఆయన పరీక్షలు చేశారు. తలపైభాగం చర్మం మాత్రమే కాక పుర్రె ఎముక కూడా పూర్తిగా కాలి ఇన్‌ఫెక్షన్‌కు గురైందని గుర్తించారు. దీనివల్ల మెదడుకు కూడా ఇన్‌ఫెక్షన్ సోకే ప్రమాదముందని గమనించారు. దీంతో ఆ కాలిన చర్మాన్ని, పుర్రె ఎముక భాగాన్ని తీసేశారు. ఆ భాగంలో ఆ వ్యక్తి తలనుంచి తీసిన చర్మం ఫ్లాప్స్‌ను కప్పి మెదడుకు ఎలాంటి ప్రమాదాన్ని సోకకుండా విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు.ఆపరేషన్ తర్వాత పేషెంటు పూర్తిగా కోలుకున్నాడు. అతని దైనందిన జీవితాన్ని గడుపుతున్నాడు. ఆరోగ్యశ్రీ ద్వారా ఈ అరుదైన శస్త్రచికిత్సను పూర్తి ఉచితంగా నిర్వహించారు.



డా॥ అమర్ రఘునారాయణ్
ప్లాస్టిక్ సర్జన్

# గుండె రక్షణకు కొండంత అండ




డా॥ సుబ్రహ్మణ్యం, ఎండీ, డీఎం., సీనియర్ ఇంటర్‌వెన్షన్ కార్డియాలజిస్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్ర రీజియన్‌లో మొట్టమొదటి కార్డియాలజిస్ట్‌గా ప్రసిద్ధి పొంది, ఎందరికో క్లిష్టమైన వైద్య చికిత్సలు సమర్థంగా అందచేసి కొన్ని వేల జీవితాలను నిలబెట్టిన ఆరోగ్య ప్రదాత........ వైద్య రంగానికి ఎన్నో విశిష్టమైన సేవలందించిన ఘనాపాటి.

డా॥ సుబ్రహ్మణ్యం 1979లో అసిస్టెంట్ కార్డియాలజిస్ట్‌గా నిమ్స్ హాస్పిటల్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఆ తరువాత గుంటూరు, తిరుపతి మెడికల్ కాలేజీలో ప్రొఫెసర్‌గాను, విదేశాలలో ప్రముఖ హాస్పిటళ్లలో కార్డియాలజిస్ట్‌గా కొంతకాలం కొనసాగారు. మన రాష్ట్రంలోనూ, దేశంలోనే కాకుండా అమెరికా, కెనడా, నెదర్లాండ్స్, స్వీడన్, ఆస్ట్రేలియా, జపాన్, చైనా, థాయిలాండ్, బ్యాంకాక్ తదితర దేశాలలో హృదయ సంబంధిత వ్యాధుల సమస్యలపై అనేక సదస్సులలో పాల్గొన్నారు. పలువురి మన్ననలతోపాటు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మన దేశంలోని ప్రముఖ నగరాలలో గుండె జబ్బుల నివారణ, వైద్య చికిత్సలపై సదస్సులు నిర్వహించి వేలాది మందికి అవగాహన కల్పించారు. గుండె జబ్బుల నిరోధానికి (ట్రేస్ ఎలిమెంట్స్) మూలకణాల (స్టెమ్‌సెల్స్)పై పరి శోధన జరిపి విజయాన్ని సాధించారు. అందుకు బంగారు పతకంతో సత్కారాన్ని అందుకున్నారు. తాను సాధించిన ప్రగతిని పలువురికి వైద్యరూపంలో అందించి గుండె జబ్బులను తగ్గించిన మహనీయుడు. కార్డియాలజీలో రెండువేలకు పైగా యాంజియో ప్లాస్టీలు, వాల్వులో ప్లాస్టీలు 5000కు పైగా యాంజియో గ్రామ్‌లు నిర్వహించి వైద్య రంగంలో తన సత్తాను చాటారు. వీరి సేవలకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉత్తమ గుండెవ్యాధి నిపుణులు, ఉత్తమ పరిశోధకులు, ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డులందుకున్నారు. తన నైపుణ్యాన్ని విద్యార్థులకు శిక్షణ రూపంలో ఇస్తూ భవిష్యత్తు వైద్యులను తయారుచేస్తున్నారు. వీరు చేసిన పరిశోధనలకు కార్డియాలజీ సొసైటీ ఆఫ్ ఇండియా వారు బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. వైద్య రంగానికి ఎన్నో సేవలందిస్తూ ప్రపంచానికి తెలుగువారి నైపుణ్యాన్ని తెలియజేశారు. దేశ విదేశాలలో పలువురి మన్ననలను అందుకుంటున్న ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా॥ గంగట్లం సుబ్రహ్మణ్యం. ప్రస్తుతం నారాయణ ఆసుపత్రిలో డైరెక్టరుగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.



# 'నారాయణ ఆరోగ్యమస్తు' వల్ల జీవితం బాగైంది



వై. హజరతయ్య



ఆత్మకూరు మండలం బట్టేపాడు కు చెందిన యలగల హజరతయ్య (50) ఒక కూలి. అతడు పనిచేస్తూ భవనం పైనుంచి కిందకుపడ్డాడు. అతని తుంటి ఎముక విరిగింది. వెంటనే నారాయణ ఆస్పత్రికి వచ్చాడు. అతనిని ఆర్థోపెడిక్ విభాగంలో ఇటీవలే ప్రవేశపెట్టిన ఆరోగ్యమస్తు పథకంలో చేర్చారు. డాక్టరు క్రిష్ణమూర్తి, డాక్టరు పి.ఎస్.బి. శ్రీనివాసులు పరీ క్షించారు. అతనికి తుంటి కీలుమార్పిడి (హిప్ రీప్లేస్‌మెంట్) ఆపరేషన్ నిర్వహించారు. ఇప్పుడు నేను చక్కగా నడువ గలుగుతున్నానని హజరతయ్య తెలిపాడు. రోజుకూలి చేసుకుని బతికే నాలాంటి వాడికి ఇలాంటి పరిస్థితి వస్తుందనుకోలేదు. దీని చికిత్సకు చెన్నైలాంటి

## స్పందన

నగరాలకు వెళ్లే ఆర్థిక స్తోమత నాకు లేదు. దాదాపు రూ. లక్షలుచేసే ఈ ఆపరేషన్‌ను నాకు నారాయణ ఆస్పత్రి ఆరోగ్యమస్తు పథకం కింద ఉచితంగా చేసింది. మందులు, భోజనంతో సహా పూర్తి ఉచితంగా ఇచ్చి నన్ను ఆదు కున్నారు. నేను ఇప్పుడు మళ్లీ పని చేసుకోగలుగు తున్నాను.

నా కాలు బాగుచేసిన డాక్టర్లకు, నారాయణ ఆస్పత్రి వారికి నేను సదా రుణపడి ఉంటానని ధన్యవాదాలు తెలిపాడు.



డా॥ఎం.ఓ. కృష్ణమూర్తి
ఆర్థోపెడిక్ విభాగాధిపతి



డా॥పిఎస్‌బి శ్రీనివాసులు
ఆర్థోపెడిక్ విభాగం

# గుప్పెడు నట్స్‌తో గుండెజబ్బులు దూరం

రోజుకు గుప్పెడు నట్స్ తింటూ ఉంటే గుండె జబ్బులు దరి చేరవని, ఆయువు పెరుగుతుందని 'న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్' చెప్తోంది. ఇప్పటికే ఈ విషయం మీద అనేక పరిశోధనలు జరిగాయి. నట్స్ తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధులతో పాటు టైప్-2 డయాబెటిస్ కూడా అదుపులో ఉంటుందని నిర్ధారణ చేశాయి. తాజా పరిశీలన...నట్స్ తీసుకోవడం వల్ల ఆయువుపెరగడాన్ని ధృవీకరిస్తోంది. ఈ పరిశీలన 76 వేలమంది మహిళలు, 42వేల మంది పురుషుల మీద 30 ఏళ్ల పాటు జరిగింది. నట్స్‌లో ఉండే పోషకాలు, ఫైబర్, విటమిన్‌లు, మినరల్స్ ప్రభావం వల్ల ఎక్కువమందిలో అనేక దీర్ఘకాల వ్యాధులు నివారణ కావడంతో పాటు క్యాన్సర్, శ్వాసకోశ సంబంధ వ్యాధులు కూడా నివారణ అయినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ అధ్యయనంలో పాల్గొన్న వాళ్లు తీసుకున్న ప్రత్యేక ఆహారం ఏమిటంటే... రోజుకు 20 బాదం పప్పులు, 15 జీడిపప్పులు, 35 వేరుసెనగ పప్పులు.

# పాలిచ్చే తల్లులకు...క్యాన్సర్ రాదా?

## తెలుసుకుందాం..

అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ నిర్వహించిన అధ్యయనంలో తెలిసిన విషయం ఏమిటంటే... స్త్రీలలో ఓవేరియన్ క్యాన్సర్ రావడానికి, బిడ్డకు ఎక్కువకాలం పాలివ్వకపోవడానికి సంబంధం ఉంది. ఎక్కువకాలం పాలివ్వడం వల్ల ఓవేరియన్ క్యాన్సర్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయి. దాదాపుగా 30 నెలలకు పైగా బిడ్డకు



పాలిస్తే (పుట్టిన అందరు పిల్లలకు కలిపి) ఓవేరియన్ క్యాన్సర్ వచ్చే రిస్క్ 90 శాతం తగ్గుతుంది. పదినెలలకు లోపే పాలివ్వడం ఆపేసిన తల్లులకు రిస్క్ కొంచెం ఎక్కువే.

ఇందుకు కారణాలు ఏమై ఉండవచ్చు అని పరిశీలిస్తే... బిడ్డకు పాలిచ్చే రోజుల్లో అండం విడుదల (ఒవ్యులేషన్) ప్రక్రియ ఆలస్యమవుతుంది. అండం విడుదలయ్యే సంఖ్యకు అండాశయ క్యాన్సర్ రావడానికి సంబంధం ఉండవచ్చని అధ్యయనకారుల అభిప్రాయం.

# హృద్రోగులకు ఉపకరించే యంత్రం (I.A.B.P)



డా॥విక్టర్ రవికుమార్
సీటీ సర్జన్




ఐఏబీపీ అనగా (Intra Aortic Balloon Pump) అత్యాధునికమైన ఈ పరికరం ముఖ్య ఉపయోగం హార్ట్‌ఎటాక్, బీపీ తగ్గిన పరిస్థితుల్లో అమూల్యమైన సేవలు అందిస్తుంది. హార్ట్‌ఎటాక్ వచ్చిన సమయంలో గుండె పనితీరు తీవ్రంగా దెబ్బతిన్న సమయంలో, బీపీ బాగా తక్కువగా ఉన్న పరిస్థితుల్లో (కార్డియోజెనిక్ షాక్) ఈ పరికరం తాత్కాలికంగా రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. గుండెకు మద్దతునిస్తుంది. బైపాస్ సర్జరీ తర్వాత గుండె బలహీన పరిస్థితుల్లో కూడా తాత్కాలికమైన పద్ధతిలో పనిచేస్తుంది. నారాయణ ఆసుపత్రిలో ఉన్న ఈ పరికరం అత్యంత అమూల్యమైనది.

## యాంత్రిక అద్భుతాలు

# కార్డియాక్ అవుట్‌పుట్ మానిటర్



డా॥ఆర్.హరీష్
కార్డియాక్ అనస్థటిస్ట్



ఈ మానిటర్ అత్యాధునికమైనది. ఇది కేవలం హార్ట్‌రేటు మాత్రమే కాకుండా కార్డియాక్ అవుట్‌పుట్ అంటే గుండె ఒక నిముషానికి, ప్రతి హార్ట్‌బీట్‌కు ఎంత రక్తం పంపు చేస్తుందో తెలియజేస్తుంది. దీని ఆధారంగా పేషెంట్ గుండె పనితీరును ఖచ్చితంగా తెలుసుకోవచ్చు. మిషన్ ఇచ్చే సమాచారాన్ని బట్టి వాడే మందులు (ఉదా: ఐనోట్రోప్స్) డోసులు నిర్ణయించుకోవడానికి వీలు ఉంటుంది. కార్డియోజెనిక్ షాక్ పరిస్థితుల్లో ఈ పరికరం అవసరం చాలా విలువైనది. మెట్రో నగరాల్లోనే అందుబాటులో ఉండే ఈ అత్యాధునిక యంత్రం ఇప్పుడు నారాయణ హాస్పిటల్‌లో ఉంది.



## కళ్లు ఎర్రబడితే...అలర్జీ



కళ్లకు వచ్చే సాధారణమైన అసౌకర్యం అలర్జీ. కళ్ల డాక్టర్‌ను సంప్రదించే పేషెంట్లలో పాతికశాతం మంది కళ్లు ఎర్రబడడంతో కంగారు పడేవాళ్లే. కళ్లు ఎర్రబడడం, దురద పెడుతూ అసౌకర్యంగా ఉండి నలిపేలనిపించడం, వెలుతురును చూడలేకపోవడం వంటి సమస్యలకు

ఇందుకు చికిత్స కళ్లను శుభ్రంగా ఉంచుకోవడమే. దోసిట్లో చన్నీటిని తీసుకుని కళ్లు మునిగేలా చేయడం ద్వారా కళ్లు శుభ్రపడుతాయి. అలాగే చేతులను కూడా శుభ్రంగా ఉంచుకోవాలి. కళ్లు మంటపెట్టినా సరే కంటిని రుద్దకూడదు. ఒకవేళ ఇరిటేషన్ భరించలేనంతగా ఉంటే డాక్టర్

# ఐస్‌ప్యాక్ ఎలాంటప్పుడు పెట్టాలి

గాయం తగిలిన చోట ఐస్‌తో అద్దడం వల్ల ఉపశమనం కలుగుతుంది. ఇలా ఐస్‌తో బాధ నుంచి ఉపశమనం పొందడం అన్నది తాజాగాయాల విషయంలోనే జరుగుతుంది. వాటి విషయంలోనే ఐస్ ఎక్కువగా ప్రభావం చూపుతుంది. దెబ్బ తగిలినప్పుడు ఆ ప్రాంతం ఎరుపెక్కుతుంది. వాపు వచ్చి ఆ ప్రదేశం కాస్త వేడిగా మారుతుంది. అప్పుడు అక్కడ ఐస్ పెట్టడం వల్ల స్థానికంగా ఉష్ణోగ్రతలు తగ్గుతాయి. తర్వాత ఆ ప్రాంతంలోని రక్తనాళాలు సంకోచిస్తాయి. కొద్ది నిమిషాల తర్వాత అవే రక్తనాళాలు వ్యాకోచిస్తాయి. ఇలా రక్తనాళాల సంకోచ-వ్యాకోచాలను 'లూయిస్-హంటింగ్ చర్య' అంటారు. దీనివల్ల చిన్న రక్తనాళాలు వ్యాకోచించగానే దెబ్బతగిలినప్పుడు ఏర్పడ్డ మలిన పదార్థాలన్నీ రక్తంలో ఒక్కసారిగా కలిసి పలచబారిపోతాయి. దాంతో వాపు తగ్గుతుంది. ఆ ప్రాంతంలో వాపు, దెబ్బ త్వరగా తగ్గడానికి రక్తనాళాలు వ్యాకోచించి, రక్తప్రసరణ ఎక్కువగా జరగడం తోడ్పడుతుంది. ఐస్ పెట్టడం వల్ల కోల్డ్ రెసెప్టార్స్ ఉత్తేజం చెంది ఎండార్ఫిన్స్, ఎన్‌కెఫలిన్స్ అనే ఉత్ప్రేరకాలు విడు అవుతాయి. దాంతో నొప్పి తగ్గుతుం ఐస్ పెట్టగానే నరాల నుంచి సంకేతాల వేగం (నర్వ్ కండ వెలాసిటీ) తగ్గుతుంది. కండర బిగుతు కూడా



తగ్గుతుం

ఐస్ ప్యాక్ అన్నది కనీసం 10-15 నిమిషాలు పెట్టాలి.

ఇక్కడ గమనించాల్సిన ప విషయం ఏమిటంటే..ఐస్ క్యూ నేరుగా ఒంటిమీద పెట్టకూడ క్యూబ్స్‌ని టవల్‌లో గాని, కవర్‌లో గ పెట్టి గాయం మీద పెట్టాలి. అల జెల్ ప్యాక్స్ కూడా అందుబాటు ఉంటున్నాయి. వాటితో కూడా ఐస్‌పె పెట్టుకోవచ్చు.

ఐస్‌ప్యాక్ ఈ సందర్భాల్లో ఆర్థరైటిస్ ఉన్నప్పుడు వాపు, మ వచ్చిన చోట (టెండర్ పాయింట్స్‌ల /అప్పుడే అయిన గాయాల (ప్ర ఇంజరీస్)కు ఐస్‌ప్యాక్‌పెట్టాలి.

# క్యారట్ ఆరోగ్య ప్రదాయిని

క్యారట్‌లో ఉండే బీటాకెరోటిన్‌ని విటమిన్ 'ఎ'గా మారుస్తుంది కాలేయం. ఇది రెటీనాను ఆరోగ్యంగా ఉంచి రేచీకటి, చూపు మందగించడం, పొ ఏర్పడడం వంటి సమస్యలను నివారిస్తుంది. ఇంకా...

- బీటా కెరోటిన్ యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేసి చర్మ కణాలన ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో వార్ధక్య లక్షణాలు ఆలస్యమవుతాయి. సూర్యరశ్మి నుంచి చర్మాన్ని కాపాడుతుంది.
- చర్మం మీద ముడతలు, యాక్నె, చర్మం పొడిబారడం, పిగ్మెంటేషన్ (మంగు) బ్లెమిషెస్ (నల్లటి గీతలు) వంటి వాటిని కూడా నివారిస్తుంది.



- క్యారట్‌లో ఉండే కెరోటినాయిడ్స్ గుండె సమస్యలను తగ్గిస్తాయి. రోజూ క్యారట్ తీసుకుంటుంటే కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, కోలన్ (పెద్దపేవు) క్యాన్సర్‌లను నివారించవచ్చు.
- కాలేయం నుంచి విషపూరితమైన వ్యర్థాలను తొలగిస్తుంది. దీంతో ఫ్యాటీ లివర్ సమస్య రాదు. క్యారట్‌లోని పీచు పేగులను శుభ్రం చేస్తుంది.
- క్యారట్ తింటే దంతాలు, చిగుళ్లు కూడా శుభ్రమవుతాయి. దంతాల మీద నిలిచిన గార, ఆహార పదార్థాల అవశేషాలు తొలగిపోతాయి. లాలాజలం బాగా ఉత్పత్తి అవుతుంది. బ్యాక్టీరియా నివారణ అవుతుంది. అందుకే కనీసం

# వైద్య ఆచార్య



| | |
|---|---|
| పేరు | : డాక్టర్ నారా జనార్ధన్ |
| స్వస్థలం | : నెల్లూరు |
| ఎంబీబీఎస్ | : ఎస్.వి.మెడికల్ కళాశాల, తిరుపతి (1977) |
| డి.ఎల్.వో | : ఎస్.వి.మెడికల్ కళాశాల, తిరుపతి (1979) |
| ఎం.ఎస్ | : (ఇ.ఎన్.టీ) ఎస్.వి.మెడికల్ కళాశాల, తిరుపతి (1980) |
| ప్రస్తుత హోదా | : ఐదేళ్ల నుంచి ప్రొఫెసర్ (ఇ.ఎన్.టీ), నారాయణ వైద్యశాల |
| వయస్సు | : 60 ఏళ్లు |
| ప్రాతినిధ్యం | : చెన్నై, హైదరాబాద్‌లో జరిగిన జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో ప్రాతినిధ్యం. |
| అవార్డులు | : జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో 6 పత్రాల ప్రచురణ |
| ఆసక్తి | : ఆధునిక ఇ.ఎన్.టీ సర్జరీలు, మైక్రో ఇయర్ సర్జరీ, ఎండోస్కోపి సైనస్ సర్జరీ గురకకు (స్నోరింగ్) సర్జరీ |

## పాలకూరలో పోషకాలు !

+ పాలకూర తింటే...ఆస్టియోపోరోసిస్ (ఎముకలు బలహీనపడడం, గుల్లబారడం), రక్తహీనత, గుండె సంబంధిత వ్యాధులు, కోలన్ క్యాన్సర్, ప్రొస్టేట్ క్యాన్సర్‌లను నివారించవచ్చు.

+ పాలకూరలో...విటమిన్-ఎ, విటమిన్-సి, విటమిన్-ఇ, ఫ్లేవనాయిడ్ పాలీ ఫినోలిక్ యాంటీ ఆక్సిడెంట్లు, బీటాకెరోటిన్ ఉంటాయి.

+ గాయాలు, వ్యాధులను తగ్గించే గుణం పాలకూరకు ఉంది. పాలకూరతో మెదడు పనితీరు మెరుగుపడుతుంది. వార్ధక్యంలో వచ్చే మతిమరుపు (అల్జీమర్స్)ను నివారిస్తుంది.

+ పాలకూరలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు కూడా ఎక్కువ. జీర్ణవ్యవస్థను మెరుగుపరిచే ఫైబర్ తగినంత ఉంటుంది. కేలరీలు తక్కువ కాబట్టి కొలెస్ట్రాల్, అధిక బరువును తగ్గించుకోవాలనుకునే వారికి పాలకూర చక్కటి పరిష్కారం.

+ ఇందులో ఐరన్ ఎక్కువగా లభిస్తుంది. కాబట్టి రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుంది. శారీరక జీవక్రియలు (బాడీ మెటబాలిజమ్) మెరుగవుతాయి.

+ విటమిన్-ఎ కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

# కొత్తబలగం

**నారాయణ వైద్యశాల వైద్య సేవలకు ప్రఖ్యాతి గాంచింది. నెల్లూరు, పొరుగునున్న మూడు జిల్లాలకు సేవలను అందిస్తోంది. ఎందరో ప్రఖ్యాత వైద్యులు ఇక్కడ సేవలను అందిస్తున్నారు. నదులన్నీ మహాసముద్రంలో కలిసినట్లుగా విభిన్న ప్రాంతాల్లో పేరుగాంచిన వైద్యులంతా ఇక్కడ సేవలు అందించేందుకు ముందుకు వస్తున్నారు. వారి రాకతో రోగులకు మరిన్ని సేవలు లభించే అవకాశం ఏర్పడింది. అలా కొత్తగా వచ్చి చేరిన వైద్య ప్రముఖుల వివరాలను దిగువనిస్తున్నాం.**

డా॥ బి. అనూష



: కాన్పులు, గర్భకోశవ్యాధులు ఎంబీబీయస్ - మహాత్మాగాంధీ మెడికల్ కాలేజ్.
యం.ఎస్- శ్రీరామచంద్ర యూనివర్సిటీ, చెన్నై.

డా॥ ఎస్.సుదీప్తి



: కాన్పులు, గర్భకోశవ్యాధులు ఎంబీబీయస్ - కాకతీయ మెడికల్ కాలేజ్, వరంగల్ యం.ఎస్- కాకతీయ మెడికల్ కాలేజ్, వరంగల్

డా॥ ఆర్. నారాయణ



: జనరల్ సర్జరీ, ఎంబీబీయస్ - కర్నూలు మెడికల్ కాలేజ్, కర్నూలు, యం.యస్ - కర్నూలు మెడికల్ కాలేజ్, కర్నూలు

డా॥ కె.వి. నాగకిరణ్



: ఆర్థోపెడిక్ విభాగం, ఎంబీబీఎస్ - జేఎస్ఎస్ మెడికల్ కాలేజి, మైసూర్, డి.ఆర్థో (జేఎస్ఎస్ మెడికల్ కాలేజి, మైసూర్), డీఎన్‌బీ - గంగా హాస్పిటల్, కోయంబత్తూర్.

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. అయా విభాగాల వివరాలివి.

| | |
|---|---|
| పడకలు : 1,280 | ప్రత్యేక విభాగాలు : 22 |
| ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 | ఆపరేషన్ థియేటర్లు : 23 |

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ.
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రైనాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరీ

## సంప్రదించవలసిన అధికారులు

| | |
|---|---|
| డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్), | 9491042922 |
| డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్), | 9848549324 |
| డాక్టర్ ఎం. వీర ప్రసాద్, (ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్), | 9494303535 |
| డాక్టర్ విజయమోహన్‌రెడ్డి చెన్నారెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్) | 9490166644 |
| డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్), | 9491793547 |
| డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490795836 |
| డాక్టర్ ఎస్. సతీష్ (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్), | 9490166094 |
| సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం), | 9490166200 |